




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 12 అక్టోబరు 2025

పేజీలు 8




సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కుటుంబానికి బాలికలే బలమైన పునాదులు: సూపర్వైజర్ శకుంతల



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాలికలు కుటుంబానికి బలమైన పునాదులు లాంటి వారని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను వలివేరు హైస్కూల్ ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ బాలికలు సమాజాభివృద్ధికి మూల స్తంభాలు లాంటి వారన్నారు. బాలికలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాలికలు కుటుంబాలకే కాకుండా సమాజానికి ఆశాకిరణాలు అన్నారు. బాలికలకు సమాన హక్కులు రక్షణ మరి యు విద్యా అందించడం ద్వారా సమాజం మరింత బలపడు తుందన్నారు. ముందుగా గ్రామంలో బాలి కల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు,కిశోరీ బాలికలు భారీ ర్యాలీ కార్యక్ర మాన్నీ నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కార్య కర్తలు అంకమ్మ, సుజాత,రత్నకుమారి, అనూష, భాగ్యమ్మ, సత్యవతి, దానకుమారి, వెంకటే శ్వరమ్మ, రాజ్య లక్ష్మి,శశికళ, సునీత, సుభాషిని, ఝాన్సీ, మార్త కుమారి, నాగమల్లేశ్వరి కిశోరీ బాలికలు పాల్గొన్నారు.

**మోదుగూరు సెక్టార్ పరిధిలో...** మోదుకూరు సెక్టార్ పరిధిలోని మోదుకూరు హైస్కూల్ ఆవరణలో సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, పీటర్, శ్యామలాదేవి, ఎమ్మెస్ కే షేక్ బేగం, షణ్ముఖ సాయి నిఖిల్, అంగన్వాడి కార్యకర్తలు,కిశోరీ బాలికలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: చిన్నపిల్లల పట్ల జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం నిజాంపట్నంలోని బీసీ రెసిడెన్స్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మరియు డ్రగ్స్, సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యత, మహిళలు, చిన్నపిల్లలు పట్ల జరుగుతున్న నేరాల గురించి నూతన చట్టాలుఏ ఇతర అత్యవసర పరిస్థితులలో శక్తి యాఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో ఉన్నప్పటికీ భయపడకుండా శక్తి యాఫ్ ద్వారా ధైర్యంగా ఎదుర్కోవచ్చు అన్నరు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మత్తుపానీయాలకు యువత దూరంగా ఉండాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మత్తు పానీయాలు మనిషి ఆరోగ్యానికి హానికరంగా మారుతాయని అటువంటి దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ ఏ రవి తెలియజేశారు.కేర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జంపని,పోతుమర్రు గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీ యాలు సేవించడం వల్ల అనారోగ్య పాలవ్వడమే కాకుండా వ్యక్తి నాడీ వ్యవస్థ ను దెబ్బతీస్తాయని, మానసిక ఉద్రేకాలకు లోనై అనారోగ్యం పాలవుతారన్నారు.అటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండటం వల్ల ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు,యువకులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ బాలికా సంరక్షణకు దోహదపడాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సమాజంలో నివసిస్తున ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను కాపాడాలని వారికి అన్ని విధాలుగా అండ దండ గా ఉండాలని వారు చదువుకోవడానికి తోడపాటు ఇవ్వాలని చెప్పారు.చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలియజేశారు.అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని చైల్డ్ అడ్వకేసి ఫోరం ఆధ్వర్యంలో చావలి కోడుపూరు గ్రామాల్లో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఆడపిల్లలను చదివిస్తే సమాజం బాగుంటుందని చదివే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో చైల్డ్ డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ కే కీర్తన, సుధారాణి,గ్రామా బాలల రక్షణ కమిటీ సభ్యులు అయిన అంగన్వాడీ వర్కర్స్,డ్వాక్రా మహిళలు, యువతులు యువకులుపాల్గొన్నారు.

## గృహ ప్రవేశ మహోత్సవంలో అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దత్తాత్రేయ స్వామి వారి ఆలయం దగ్గరలో యేర్వ రమణరెడ్డి(రవి), లక్ష్మీదేవి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు సమాజంలో ప్రాధాన్యత కల్పించాలి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: సమాజంలో బాలికలకు విద్య ఆర్థిక ఆరోగ్య విషయాలలో అత్యధిక ప్రాధాన్యత కల్పించాలని మోపర్రు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.శనివారం గోవాడ అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్ర పరిధిలోని కిశోర బాలికలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కోలాటం, డాన్స్, కుర్చీ లాట,నడక,రన్నింగ్ పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికల అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక ఆర్థిక విద్య ఆరోగ్య సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించడం వాటి పరిరక్షణ పరిష్కారానికి ప్రేరేపించటం ఈ బాలికల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతిభ కనబరచిన బాధితులకు సూపర్వైజర్ విజయలక్ష్మి బహుబతులను అంది ంచారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యక ర్తలు కె రత్నకుమారి,సుమ, సంధ్యారాణి,ఎం రత్నకుమారి, తల్లులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోటగడ్డలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ప్రకాశం జిల్లా ఆరోగ్య విస్తృత, మీడియా అధికారి బెల్లం నరసింహారావు శనివారం సందర్శించారు. పట్టణ ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి, సిబ్బంది హాజరై రి పట్టణ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి ఎఫ్ఆర్ఎస్ తప్పక వేసుకోవాలి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ- ఆంధ్ర స్వచ్ఛ ప్రకాశంలో భాగంగా అందరూ పరిసరాల పరిశుభ్రత, కార్యాలయం శుభ్రతను పాటించాలని జాతీయ కార్యక్రమాలైనా మలేరియా క్షయ వ్యాధి, బోధ వ్యాధి, కుష్టు వ్యాధుల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు కుటుంబ నియంత్రణ మానసిక ఆరోగ్యం రాష్ట్రీయ స్వస్థ కిశోర కార్యక్రమాన్ని జాతీయ అందత్వ నివారణ కార్యక్రమాల నిర్వహణ లక్ష్యాలు సాధించాలని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రంలో సచివాలయ స్థాయి నుండి ఆర్ఎంపిల ఆస్పత్రుల పేర్లు, అడ్రస్సులు సేకరించాలని తెలియజేశారు. ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ సూర్య చంద్రకి లక్ష్యాలు సాధించాలని సూపర్వైజర్ సుధారాణికి రిపోర్టింగ్ రిజిస్టర్ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, జిల్లా మాస్ మీడియా అధికారి బెల్లం నరసింహారావు పాల్గొన్నారు.

## శ్రీశైలం మహాక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలి: బిజెపి ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: హిందూధర్మ పరిరక్షణకు, సనాతన ధర్మ విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దక్షిణ భారతంలోనే అతిపెద్ద శైవక్షేత్రంగా ప్రసిద్ధి పొందిన శ్రీశైల మహాక్షేత్రాన్ని, తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభ్యర్ధించారు. శ్రీశైల క్షేత్రం కేవలం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం మాత్రమే కాక, భారతీయ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధి ద్వారా హిందూ ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సత్సంకల్పంతో దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఈ క్రమంలో శ్రీశైల మహాక్షేత్రాన్ని కూడా మరింత అభివృద్ధి పరచాలని కోరారు. శ్రీశైల మల్లన్న స్వామి దర్శనానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని, అందువలన ఇక్కడ రహదారులను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అందులో ముఖ్యంగా దోర్నాల, శ్రీశైలం రహదారిని మరింత విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైల మహా క్షేత్రంలో కొత్త క్యూకాంప్లెక్స్ నిర్మాణం, కొత్త ప్రసాదాల తయారీ పోటు నిర్మాణం, సామూహిక అభిషేక మండప నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తే శ్రీశైలం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు ఏలూరి రామచంద్రారెడ్డి.



## గృహ ప్రవేశ మహోత్సవంలో అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామంలో పల్లెబోయిన కాశయ్య, వెంకటమ్మ నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో, శ్రీరామా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలోని బొగ్గరపు మణికంఠ కళ్యాణ మండపంలో మాజీ సర్పంచ్ తత్తూరి రత్న ప్రసాద్, మరియమ్మ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు ఎస్కే మాబు, జనసేన కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, వెంగల్ రెడ్డి, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి, మల్లారెడ్డి, జంగిల్, పిచ్చయ్య, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కల్తీకల్లు అమ్మకం, రవాణా చేయడం చట్ట రీత్యా నేరం

నగరం, మేజర్‌న్యూస్: కల్తీకల్లు అమ్మకం, రవాణా చేయడం చట్ట రీత్యా నేరమని, రికార్డులను తప్పనిసరిగా రాయాలని, కేటాయించిన ప్రదేశంలోని తాటి చెట్ల నుంచి మాత్రమే కల్లు గీయాలని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం మండలాల్లోని టీసీఎస్, టీఎఫ్టీ ప్రసిడెంట్లు, సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విజయలక్ష్మి మాట్లాడుతూ కల్లు శాంపి ల్స్ తీస్తామని, అందులో ఏదైనా కల్తీ చేసినట్లు గుర్తిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీసీఎస్, టీఎఫ్టీ ప్రసిడెంట్లు, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌యంపిలు సమాజ సేవలో కూడా ముందుండాలి





**ప్రజాసేవలో ఆర్ఎంపీలు సైనికుల పనిచేయాలి**

**ఆర్ఎంపీల కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేసిన గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల ప్రాణాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఆర్ఎంపీలు దేనని,వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా ప్రజా సేవగా భావించాలని ఆర్ఎంపీలకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సూచించారు. దర్శి కురిచేడు రోడ్‌లోని చలివేంద్ర కొండ వద్ద ఆర్ఎంపి, పి.ఎం.పి ప్రజా వైద్యుల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలుకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపా రావు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేరులోనే ప్రజా వైద్యం ఉంది ఆపేరును మనం నిలుపుకో వాలన్నారు. గ్రామాలలో ఆర్ఎంపీలు ప్రాణదాతలు అన్నారు. ప్రతి ఒక్కరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మీరే గుర్తొస్తారని ఆమె వివరించారు. అందుకు అనుగుణంగా నేను ఒక డాక్టర్ గా మీ అందరికీ ఒక ముఖ్య విషయం చెప్పదలుచుకు న్నాను ఆర్ఎంపీలు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని తద్వారా గ్రామాలలో ప్రజా ఆరోగ్య సేవతో పాటు మన ఉపాధి కూడా ఉంటుందన్నారు అంతేకానీ ఎలాంటి వృత్తి నైపు ణ్యత లేకుండా కొందరు ఆర్ఎంపీలు డబ్బు కోసం ఈ వృత్తిలోకి వస్తున్నారని అది చాలా బాధాకరమని అలాంటి వారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె హెచ్చరించారు. జబ్బులు గుర్తించడం చిన్నచిన్న వైద్య సేవలు అందించి మెరుగైన వైద్య సేవల కోసం డాక్టర్ పట్టా పొందిన ఉన్నత మైన డాక్టర్ల వద్దకు పంపించాలని ప్రజల ప్రాణాలు పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కమిషన్ల కోసం వృత్తి గౌరవాన్ని పోగొట్టుకోవద్దని ఆమెతో పలికారు. ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజా వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని ఆమె కోరారు. దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, ఆర్ఎంపీ స్టేట్ అధ్యక్షులు గోవింద రాజు, నాగేశ్వరరావు, ఆర్ఎంపీ జిల్లా అధ్యక్షులు కృష్ణరెడ్డి, దర్శి టౌన్ పార్టీఅధ్యక్షులు చిన్న, నియో జకవర్గంలోని ఆర్ఎంపీలు డాక్టర్లు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక చీమకుర్తి మండల శాఖ ఆధ్వ ర్యంలో స్థానిక బాలికల గురుకుల పాఠశాల నందు విద్యార్థినీలకు బాలిక హక్కులు, రక్తహీనత, రుతు సమస్యలపై వైద్య నిపు ణులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి. జవహర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి బాలిక చదువుకోవడాన్ని తన హక్కుగా భావించాలని, దానికి ఆటంకం ఏర్పడితే పెద్దలు దృష్టికి తీసుకురావాలని అన్నారు.విద్యతో పాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత ఇంటర్నెట్ సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తదనంతరం ఒంగోలుకు చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ వి.ప్రశాంతి గారు మాట్లాడుతూ స్త్రీలకు కౌమార దశలో ఎదురయ్యే నెలసరి సమస్యలు, హార్మోన్ అసమతుల్యత వల్ల కలిగే బాధల గురించి అవగాహన కల్పించారు. మరొక స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బి. లక్ష్మీ శారద మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలామంది బాలికలు రక్తహీనత వల్ల అనేక ఆరోగ్య సమస్యల తో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతతో పాటు పలు రుగ్మతలను నిర్మూలించ వచ్చునని అన్నారు. బాలికా ఆరోగ్యంపై స్టడీ క్లాసు చెప్పారు. అనం తరం ప్రశ్నోత్తరాల ద్వారా విద్యార్థినిలకు పలు సందేహాలను నివృత్తి చేశారు.ఎదిగే ఆడపిల్ల ఏమి తెలుసుకోవాలి అనే పుస్తకాన్ని విద్యార్థినిలకు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల విద్యార్థినిలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు కలిగి, సందేహా లున్నా, నివృత్తి చేసుకొనుటకు డాక్టర్ లక్ష్మీ శారదని వారి జవహర్ నర్సింగ్ హోమ్ నందు సంప్రదించుటకు జె.వి.వి ఆధ్వర్యంలో ఉచిత ఓ.పి కార్డులను విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సేఫ్ హాండ్స్ టెక్నో ల్యాబ్స్ వారి సహకారంతో 250 మంది బాలికలకు ఉచితంగా రక్త శాతం మరియు రక్త వర్గ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్, ప్రిన్సిపాల్ ఫ్లారెన్స్, స్టాఫ్ నర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్టూరు సిఐ, పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్టూరు మండలం దేగరమూడిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ఎస్సీ యువకులకు అరికాళ్ళ కోటింగ్ ఇచ్చిన సీఐ, కానిస్టేబుళ్ళు, విగ్రహం తొలగించిన పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చెయ్యాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నాగేంద్ర మాట్లాడుతూ బాధి తులు పోలీసులకు పంపిన ఫిర్యాదును చూపించారు. అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా, అవమానకరంగా తొలగించిన పంచాయతీ కార్యదర్శి బొమ్మన బోయిన శ్రీనివాసరావు, స్థానిక ఎస్సీలను అంబేద్కర్ విగ్రహం పెట్టారని తప్పుడు కేసు పెట్టించి, దగ్గరుండి పోలీసులతో కొట్టించిన టిడిపి నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు, గోరంట్ల శేషగిరి, తప్పుడు కేసు పెట్టిన అన్నం హనుమంతరావుపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చెయ్యాలని బాధి తులు స్పీడ్ పోస్టు ద్వారా మార్టూరు పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు పంపారన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు అల్లాడి ప్రమోద్ కుమార్, జ్యోతి పోతులూరి, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, దేవరపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతిపై కేసు నమోదు

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపి గ్రామానికి చెందిన షేక్ ఆరిఫ్ తండ్రి అబ్దుల్‌రషీద్ వయస్సు 22 సంవత్సరాలు తాను ప్రేమించిన యువతికి తనకి మనస్పర్థలు వచ్చి గొడవలు జరుగుతుండగా తనపై హైదరా బాద్‌లోని కూకట్పల్లి పోలీసుస్టేషన్‌లో ఆమే పిర్యాదు ఇవ్వగా అక్కడ ఇద్దరికి కౌన్సిలింగ్ చేసినట్లు అప్పటినుండి ఇద్దరికీ గొడవలు జరుగుతుండగా మృతుడు మనస్తాపం చెంది చనిపోవాలని ఉద్దేశంతో ఈనెల 10వ తేది శుక్రవారం అర్థ రాత్రి 02.30 గంటల సమయంలో తన ఇంట్లో హాల్‌లో ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకొని చనిపోగా తన తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండపి పోలీసు స్టేషన్ ఎస్సై ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## సబ్ జైలు సందర్శన

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సబ్ జైల్‌లో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది, పరిటాల సురేష్ సబ్ జైల్ లోని ఖైదీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు అందుతున్న న్యాయ సహాయం, న్యాయవాది లేని వారికి ఉచిత సహాయం, గురించి భోజనం గురించి ఆరా తీశారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియ చేయండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపర్‌డెంట్, స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.





## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: స్మార్ట్‌రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ బియ్యం పక్కగా పట్టకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టి పేద ప్రజలు ఎంతో ఉపయో గకరంగా ఉండేందుకు రూపొందించారన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మారేళ్ల వెంకట శేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు చరిత్రలో కొత్త అధ్యయన్ని స్థాపించినందుకు మరో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల లక్ష్మీ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం 100 శాతం హామీలు అమలు కూడా నెరవేర్చమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు వీఆర్వోలు నాయకులు పాల్గొన్నారు.

## పేస్‌లో మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని పేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఒంగోలులోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'మారక ద్రవ్యాలు దుర్వినియోగం, అక్రమ మద్యం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాధాన్య అతిథులుగా కె.హెమంత నాగరాజు, డిప్యూటీ కమిషనర్ , ప్రకాశం, బాపట్ల జిల్లాలు షే. ఆయేషా బేగం, జిల్లా మత్తు, ఉత్పత్తి నిరోధక అధికారిణి, ప్రకాశం జిల్లాలు, శ్రీమన్నారాయణ సీఈవో స్టెప్ ఒంగోలు, వి వెంకట్ డి.ఎస్.పి ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఎన్ నరహరి సిఐ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అకాడమిక్స్, డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, రూప అకేషన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్, అధ్యాపక బృందం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. మల్లికార్జునరావు, బి. సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి, వ్యవసాయ అభివృద్ధికి ధన్ ధాన్య



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో 'ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం' లైవ్ ప్రత్యేక్ష ప్రసార కార్యక్ర మాన్ని కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డా.జి.రమేష్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం రైతు సంక్షేమానికి, వ్యవసాయ సమృద్ధికి, దేశ ఆహారభద్రతకు మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాబోయే ఆరు సంవత్సరాలపాటు, కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కోసం భారీగా నిధులు వెచ్చిస్తూ, రైతు ఆదాయం పెరగడానికి, పంటల వైవిధ్యం సాధించడానికి, నిల్వ-ప్రాసెసింగ్ సదుపాయాలు పెంచడానికి అన్ని చర్యలు చేపట్టబోతుందని వివరించారు. అదేవిధంగా ఈ యోజన ద్వారా దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ప్రత్యేకంగా ఎంపిక చేశారన్నారు. ప్రధానమంత్రి మాట్లాడిన హిందీలో మాట్లాడిన సారాంశాన్ని కె.వి.కె గృహ విజ్ఞాన శాత్రవేత్త టి.మానస తెలుగులోకి అనువాదిస్తూ వ్యవసాయ ఉత్పాదకత పెంచడం, ఆధునిక సాగు పద్ధతులు ప్రవేశపెట్టడం, నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం ఈ పథకం ప్రధాన లక్ష్యంమన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాత్రవేత్తలు డా.టి.వేంకటేశ్వర రెడ్డి, టి.మానస మరియు జిల్లాలోని వ్యవసాయ, అనుబంధ శాఖ అధికారులు యం.రజని కుమారి, ఇన్‌చార్జి డి.ఎ.ఓ వి.సుభాషిణి, యస్.సుచరిత, ఎ.డి.ఎ బాలాజి నాయక్, డా.బసవయ్య, ఇన్‌చార్జి, దర్శి వివిధ మండల ఎ.ఓలు, హెచ్.ఓలు రైతులు, డీలర్లు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ముందుగా గ్రామంలో అమరనేని నాగేశ్వరావు-రమాదేవి దంపతుల



కుమార్తె వివాహం సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి నూతన వధువు గాయత్రిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో కోయ బాలకోటయ్య మాతృమూర్తి, దేవినేని సాంబశివరావు భార్య ఇటీవల ఇరువురు అనారోగ్యంతో పరమపదించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## వివాహ వేడుకల్లో దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామం కాకతీయ కన్వెన్షన్ హాల్లో శనివారం మోటుపల్లి వారి వివాహ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన హ్యాపీ ఫ్లెక్స్ ప్రింటింగ్‌ను ప్రారంభించారు. హ్యాపీ ఫ్లెక్స్ ప్రింటింగ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించాల బ్రహ్మయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, లేగల్సేల్ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, బింగినపల్లి నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్‌ను కలిసిన మాధవప్రసాద్

సిఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ బొర్రారాధాకృష్ణ(గాంధీ)దంపతులను శనివారం మండలంలోని కోవిలంపాడు మిట్టపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మనుగా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ బొర్రారాధాకృష్ణను మాధవప్రసాద్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపి నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

# జీజీహెచ్‌లో కార్పొరేట్ వైద్య సేవలు





- పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట
- జీజీహెచ్‌ను అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తాం
- జీజీహెచ్‌లో సెంట్రల్ ఏసిను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జీజీహెచ్‌ను అన్నీ విధాలుగా ఇంకా అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. పేషంట్ల అవసరాలకు తగినట్లుగా జిజిహెచ్‌ను అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని, పేషంట్ల సౌకర్యాల కల్పనే తమ ధ్యేయం అన్నారు. జిజిహెచ్ ఐసియు విభాగంలో 40 లక్షలతో ఆధునీకరించిన సెంట్రల్ ఏసిను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భగా దామచర్ల మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి సేవలు అందటం శుభపరిణామం అన్నారు. సెంట్రల్ ఏసి సౌకర్యం ఎక్కడా లేని విధంగా జిజిహెచ్‌లో అందుబాటులోకి వచ్చాయి అన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల్లో కార్డియాలజీ, క్యాన్సర్ విభాగాల్లో జిజిహెచ్ ముందు వుందన్నారు. ఈ కార్యక్రమానికి జిజిహెచ్ సూపరిండెంట్ డా. ఎస్. మాణిక్యరావు అధ్యక్షత వహించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసిన మాస్టర్ కాంట్రాక్టర్‌ను, ఏపిఎస్ఎంఐడిసి అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. జిజిహెచ్‌కు పలు దఫాలుగా వీల్ చైర్స్, స్టేచర్‌లు బహుకరించిన మారుతినీ ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడి సిసి బ్యాంక్ చైర్మన్ డా. సీతా రామయ్య మాట్లాడుతూ ఒకప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నేడు కూటమి ప్రభుత్వాలలో మాత్రమే జిజిహెచ్‌లో అభివృధి జరిగిందన్నారు. జిజిహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు మాట్లాడుతూ జిజిహెచ్ పేషంట్ల సేవలో ముందు ఉండి, మరిన్ని సేవలు విస్తరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రిటికల్ కేర్ భవనం ప్రారంభం కానుంది అని అన్నారు. వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా శ్రీదేవి మాట్లాడుతూ ఎంబీబీఎస్ సీట్లు పెరగడం పిజిలో కళాశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు అని అన్నారు. పేషంట్ల అవసరాలకు మేరకు సిబ్బంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్, సిఎస్ఆర్ఎంవో డా. మాధవి లత, డెప్యూటీ సిఎస్ఆర్ఎంవో డా. చెంచయ్య, నర్సింగ్ సూపరిండెంట్ సంపూర్ణమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన గ్రానైట్ యజమానులు



చీమకుర్తి, మేజరన్యూస్: గ్రానైట్ సీనరేజ్ వసూలను ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం వలన వచ్చిన సమస్యను సోమవారం సాయంత్రం లోగా పరిష్కరిస్తానని కొల్లు రవీంద్ర గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులకు హామీనిచ్చారు. గత 12 రోజులుగా గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. సీనరేజ్ వసూలను ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం, సీనరేజ్ పెంపు నెలకు 1 బ్లేడుకు రూ.27 వేల నుంచి రూ.35 పెరిగింది. దానితోపాటు అనధికారికంగా ఏఎంఆర్ సంస్థ అదనంగా బ్లేడుకు మరో రూ.35 చెల్లించాలని పట్టుబట్టడంతో గత్యంతరం లేక ఫ్యాక్టరీ యజమానులు ఈనెల 1 నుంచి సమ్మెలోకి వెళ్లి గ్రానైట్ ఫ్యాక్టరీలను మూసివేశారు. దీంతో గ్రానైట్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు 80 శాతం మంది తమ స్వరాష్ట్రాలకు బయలుదేరి వెళ్లిపోయారు. గ్రానైట్ సీనరీ పెంపును తగ్గించాలని కోరుతూ ఏఎంఆర్ సంస్థల ప్రతినిధులతో గ్రానైట్ క్వారీ యజమానులు, ఫ్యాక్టరీల యజమానులు కలిసి నాలుగు దఫాలుగా జరిగిన చర్చలు విఫలమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ను ఫ్యాక్టరీ యజమానులు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడుతూ సమస్యను ఇన్నాళ్లు ఎందుకు తన దృష్టికి తీసుకురాలేదని, అవసరం ఏముందని, గ్రానైట్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మైనింగ్ అధికారులు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి సోమవారం సాయంత్రంలోగా పరిష్కరిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చినట్లు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన వారిలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు కాట్రగడ్డ రమణయ్య, లగడపాటి శ్రీనివాసరావు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, చలపతిరావు, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## రామాపురం బీచ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామాపురం బీచ్ వద్ద రూ.2.35 కోట్ల వ్యయంతో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనులను ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ రామాపురం బీచ్ ప్రాంగణాన్ని సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఆయనతో పాటు జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ. అనంతరాజు, చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ చీరాల బీచ్‌కు కేవలం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు అధికంగా వస్తున్నారు. వారికి తగిన సౌకర్యాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతులుగా రూ.40 లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి ఓహెచ్ఎస్ఆర్, పైపులైన్‌లు, రూ.30 లక్షలతో 20 డ్రెస్ చేంజ్ రూములు, రూ.10 లక్షలతో 20 ఓపెన్ షవర్ పాయింట్లు, రూ.30 లక్షలతో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (10 యూనిట్లు), రూ.95 లక్షలతో 20 బయో టాయిలెట్లు, రూ.30 లక్షలతో ఓడరేవు అభివృద్ధి పనులుచేపట్టనున్నట్లు వివరించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సందర్శనలో చీరాల మండల తహశీల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు మండలానికి చెందిన 16 మంది అనారోగ్యంతో పలు ప్రైవేట్ వైద్యశాలల్లోచికిత్సచేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కా ర్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో వేమూరు గ్రామం కు చెందిన గట్టా రాజ్యలక్ష్మి కి రూ 60,834 లు,పినపాటి చందు కు రూ 52,900 లు,గంగవరపు విజ్ఞ డివినిటీ కి రూ 31,084 లు,చావలి గ్రామం కు చెందిన పసుపులేటి అంకయ్య కు రూ 60,834 లు,తోట వెంకటేశ్వరరావు కు రూ 45,178 లు,సోమరౌతు జానకి రామయ్య కు రూ 31,100 లు,కొలాటి అనిల్ బాబు కు రూ 30,786 లు,దాసరి శ్రీనివాసరావు కు రూ 25,166 లు పెరవలి గ్రామం కు చెందిన విష్ణుమొలకల బాజీ కి రూ 70,918 లు,గుర్రం అంకమ్మ కు రూ 31,508 లు జంపని కి చెందిన యేమినేని కృష్ణ కు రూ 1,15,000 లు,గుమ్మడి భుజంగరావు కు రూ 25,100 లు అబ్బనగూడవల్లి గ్రామంకు చెందిన కనపర్తి సునీల్ కుమార్ కు రూ 87,117 లు,వరహాపురం గ్రామంకు చెందిన ఆరమల్ల కృపారాణి కి రూ 31,361 లు,వెల్లబాడు గ్రామానికి చెందిన తోడేటి సంతోష్ కు రూ 16,650 లు,కాకర్లమూడి గ్రామానికి చెందిన బొల్లిముంత శ్రీవాణి కి రూ 42,200 లు,మొత్తం రూ 7 లక్షల57 వేల 736 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో చెక్కు రూపంలో మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు.



# క్యూఆర్ కోడ్‌తో "స్మార్ట్ రేషన్" కార్డులు

పౌర సరఫరాల వ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం - కుటుంబ సభ్యులు సమగ్ర వివరాలతో స్మార్ట్ రేషన్‌కార్డులు

అర్హులందరికి రేషన్ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

జిల్లావ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు

ఒంగోలులో జిల్లాస్థాయి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన మంత్రి డా. స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ రాజాబాబు





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్మార్ట్‌రేషన్ కార్డులను ప్రవేశపెట్టడం ద్వారా పౌరసరఫరాల వ్యవస్థలో నూతన అధ్యా యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిం చిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనే యస్వామి అన్నారు. ప్రస్తుత రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడుతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల జిల్లాస్థాయి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు శనివారం కలెక్టరేట్లో నిర్వహించారు. మంత్రితో పాటు కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఇతర నాయకులు, పజాప్రతినిధులు కూడా ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కుటుంబ సభ్యుల వివరాలు, వారు రేషన్ సరుకులు పొందే దుకాణ డీలర్ వివరాలతో ఏటీఎం కార్డు సైజులో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. రేషన్ విధానాన్ని పటిష్టపరచి ఎం.డి.యు వాహనాల స్థానంలో డీలర్ వ్యవస్థను పునరుద్ధరించి వృద్ధులు, వికలాంగుల ఇంటికే నేరుగా రేషన్ సరుకులను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఒంటరి మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు కూడా రేషన్ కార్డులను ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వ 16నెలల కాలంలోనే జిల్లాలో 20వేలకుపైగా కొత్త రేషన్‌కార్డును మంజూరు చేసినట్లు చెప్పారు. నెలలో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ దుర్వినియో గాన్ని నివారించేలా సాంకేత పరిజ్ఞానంతో ఈ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెట్టింద న్నారు. ఈ కార్డు ద్వారా ఏషాపులో, ఏ సమయంలో రేషన్ సరుకులు తీసుకున్నారో ట్రేస్ చేయవచ్చు అన్నారు. కార్డు పోయినా జిరాక్స్‌కాపీతో కార్డుదారులు రేషన్ సరుకులు తీసుకోవచ్చని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వారు కూడా రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకునేలా ఉమ్మడి కుటుంబం నుంచి డివైడ్ చేసి ఇచ్చేలా మే నెల నుంచే రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింద న్నారు. రేషన్ షాపులను కూడా వివిధ సరుకులు అందుబాటులో ఉండేలా స్థానిక అవుట్ లెట్లుగా మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మేయర్ గంగాడ సుజాత, డిఎస్ఓ పద్మశ్రీ, ఆర్డీవో కళావతి, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ ఆర్. వెంకట్రావు, ఇతర అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





గిద్దలూరులో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి



కనిగిరిలో స్మార్ట్ రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి



దర్శిలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసిన టిడిపి ఇన్‌చార్జ్ డా. గొట్టిపాటి లక్ష్మి



యర్రగొండపాలెంలో లబ్ధిదారులకు స్మార్ట్‌రేషన్ కార్డులను పంపిణీ చేసిన టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో సంస్కరణలు

మెగా డీఎస్సీ ఘనత కూటమి ప్రభుత్వానిది

కొండమంజులూరు హైస్కూలు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

రహదారులు, డ్రైనేజీలను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్














పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధిపరిచి విద్యా ర్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు 365 సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేసేందుకు సెయిల్ సంస్థను వెయ్యి సైకిళ్ల అడిగామని, అందులో భాగంగానే కొండమంజులూరు హైస్కూల్ విద్యార్ధులకు 365 సైకిళ్లు ఇచ్చారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను గందరగోళం చేసిందని, 12 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తగ్గారన్నారాన్నరు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజకీయాలకతీతంగా విద్యా వ్యవస్థను ప్రతిష్ట చేసేందుకు కృషి చేస్తుందని, తమ పార్టీ ఫోటోలు నాయకుల ఫోటోలు రంగులేమీ లేకుండానే విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, బూట్లు, మొదలైన వన్నీ ఇచ్చామని చెప్పారు. 16 వేలకు పైగా పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేశామని, నేడో రేపో ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్ళబోతున్నారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక కోట్లాది నిధులతో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. అంతకుముందు బీసీ కాలనీలో ఉపాధి నిధుల ద్వారా 50 లక్షలు, డిఎంఎఫ్ నిధులు ద్వారా 15 లక్షలు, మొత్తం 65 లక్షలతో నిర్మించిన ఏడు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీని మంత్రి ప్రారంభించారు. సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలో నూతన డైనింగ్ హాలు, లక్షల వ్యయంతో పిఎం శ్రీ నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను గొట్టిపాటి ప్రారంభించారు. రాయితీతో కూడిన అగ్రికల్చర్ డ్రోన్‌ను రైతులకు అందించారు. 57 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ఎల్ఓసి పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతల సహదేవుడు, బొప్పూడి నాగేశ్వరరావు, కొండమంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు రావురి రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 14 డీఎస్సీల నిర్వహించిన ఘన చరిత్ర టిడిపిదే: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: ఉమ్మడి రాష్ట్రంలో 14 డీఎస్సీలు నిర్వహించి లక్షలాది మందికి ఉపాధ్యాయ సఉద్యోగాల అందించిన ఘనత టిడిపికే దక్కుతుందని యువత కన్న కలలు నెరవేర్చే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎంపీడీఓ ఆఫీస్‌లోని మీటింగ్ హాల్ నందు శనివారం 2025 మెగా డి.ఎస్.సి ద్వారా నూతన టీచర్ ఉద్యోగాలు పొందిన నియోజకవర్గంలోని 59 మంది నూతన టీచర్స్‌కి అభినందనలు తెలియజేసి ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించి, స్వీట్ బాక్స్ దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ మాటల ప్రభుత్వం కాదని పనిచేసి చూపించే ప్రభుత్వం అని ఎన్ని అడ్డంకులు ఉన్న మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాల ఇవ్వడం జరిగిందని అన్నారు. నియోజకవర్గం నుంచి 59 మందికి ఉపాధ్యాయ నియామకాలు ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. దర్శి ప్రాంతానికి చెందిన వారికి 60 మంది ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి



పాపారావు, మార్కెట్ చైర్మన్ సుబ్బారావు, దర్శి ఎం.ఈ.ఓలు రఘురామయ్య - 2 రమాదేవి దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు ఎం.ఈ.ఓలు సాంభాశివరా, సుబ్బారావు, ఖాలీషా, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆశాశ్రీ అద్భుత ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బెంగళూరులో జరుగుతున్న యోనెక్స్-సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ (అండర్-13) ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ - 2025లో ఒంగోలు యువ క్రీడాకారిణి దండు ఆశాశ్రీ అద్భుత ప్రతిభ కనబర్చింది. దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి క్రీడాకారిణులతో పోటీపడుతూ ఆమె బ్రాంజ్ మెడల్ సాధించి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చింది. ఇప్పటికే ఆల్ ఇండియా నంబర్ వన్ ర్యాంక్‌ను కలిగిన ఆశాశ్రీ, ఈ విజయాన్ని తన కెరీర్‌లో మరో గర్వకారణ ఘట్టంగా భావిస్తోంది. ప్రస్తుతం ఆశాశ్రీ బెంగళూరులోని ప్రకాశ్ పడుకోన్ బ్యాడ్మింటన్ అకాడమీలో కోచ్ సాగర్ చోప్రా మార్గదర్శకత్వంలో ప్రొఫెషనల్ శిక్షణ పొందుతోంది.

## స్మార్ట్ కార్డు పంపిణీ చేసిన మారెళ్ళ



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్మార్ట్ కార్డులు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతోదర్శి మండల రామచంద్రపురం గ్రామంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ మాట్లాడుతూ రేషన్ షాపుల్లో అవకతవకలు అరికట్టేందుకే స్మార్ట్ కార్డులు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గత ప్రభుత్వ మాదిరిగా నాయకుల ఫోటోలు తొలగించి ప్రభుత్వ చిహ్నం ముద్రించి ఇవ్వటం జరిగిందన్నారు.

## రమణమ్మ కుటుంబానికి అండగా టిడిపి: పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాచలం పల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త చెజా రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహానికి పూలమాలవేసి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టిపాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, నాయకులు పనిదపు చిన్న వెంకటరామయ్య, అంబటి గోవిందరెడ్డి, అంకాల వెంకటేశ్వర్లు, పత్తిపాటి అంజి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

## తక్కువ ఖర్చులో అత్యాధునిక దంత వైద్యం అందిస్తాం: డాక్టర్ నామన నవ్య



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎటువంటి దంత సమస్యలకు ఉన్నప్పటికీ అన్నిటికి పరిస్కారం చూపుతానని, అతి తక్కువ ఖర్చులో దంత సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని బాపట్ల సిరి డెంటల్ డాక్టర్ నామన నవ్య అన్నారు. బాపట్ల మండలం కొండుబట్ల వారిపాలెం గ్రామానికి చెందిన నామన నవ్య అనే మహిళ తన విద్యనంత నార్త్ ప్రాంతంలోని బిలాయిపూర్ ప్రాంతం నందు విద్యను పూర్తి చేసుకొని బాపట్ల సిరి డెంటల్ నందు దంత వైద్య నిపుణురాలిగా ఆమె పనిచేస్తున్నారు. దాదాపు 500 మందికి పైగా దంత వైద్యాన్ని ఆమె స్వయంగా చేసిన ఘనత ఆమెకు తగ్గుతుంది. సంవత్సరంలో ఒకసారి ప్రతి ఒక్కరు దంత పరీక్ష చేయించుకోవడం మంచిదన్నారు. దంత సమస్య ఏదైనా బాపట్ల టౌన్‌లో సిరి డెంటల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని డాక్టర్ నవ్య తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర కృషి: ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో భాగంగా ఎస్పీ ఆదేశాలతో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు.సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు, సిబ్బంది ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు టౌన్ ఆర్టీసీ బస్టాండ్, డార్మిటరీ, న్యూ మార్కెట్, ఓల్డ్ మార్కెట్, ప్రజారద్దీ ఎక్కువగా ఉండే ఇతర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను కనుగొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలం-చీత సహాయంతో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించడానికి టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది కీలకంగా వ్యవహరించారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్, పార్శిల్ సెంటర్లలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, అపరిచిత లగేజీలను గుర్తించేందుకు బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనుమానం కలిగిన ప్రయాణీకుల బ్యాగులను ప్రత్యేకంగా తెరిపించి చెక్ చేశారు. అంతేకాక, అనుమానాస్పదంగా కనిపించిన ప్రయాణీకుల గుర్తింపు కార్డులను పరిశీలించి, చిరునామాలు, ఇతర వివరాలను సేకరించారు. అనుమానాస్పద పార్సిళ్లు కనిపించిన వెంటనే లేదా గుర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని, ఎక్కడైనా అను మానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పటిష్టమైన భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈతనిఖీలలో ఎస్సై శివ రామయ్య, డాగ్‌హ్యాండ్లర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం : దామచర్ల సత్య

**ఘనంగా 100వ నెల రంగ భూమి కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**ఏపి నాటక అకాడమీ సభ్యురాలు విజయ నిర్మలకు ఘన సన్మానం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల 100వ నెల కార్యక్రమాలు ఈరోజు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఎస్పిబి మెలోడీస్ వారి సినీ సంగీత విభావరి, అలాగే ఇటీవల ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ సభ్యులుగా నియమింపబడిన పేముల విజయనిర్మలని జిల్లా రంగభూమి కళాకారుల సంఘం వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుందని అలాగే ప్రతినెలా రెండవ శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు 100 నెలల పూర్తి చేసుకున్న సందర్భంగా రంగభూమి వారికి అభినందనలు అని, కూటమి ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది అని చెప్పారు. బీజేపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్నీ రకాలుగా అభివృధి చెందుతున్నది అని, మన్ కీ బాత్ ద్వారా అన్నీ వర్గాల వారికి దగ్గర అవుతున్నారు అని తెలిపారు. అనంతరం సుదర్శనం నెల్లూరు వారినాటిక వంశవృక్షం నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కుటుంబ విలువలు ఇతివృత్తంగా సాగిన ఈ నాటక నటీనటుల నటన ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమాల్లో జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం కార్యవర్గ సభ్యులు అంగలకుర్తి ప్రసాదు ధేనువకొండ సుబ్బయ్య, వాకా సంజీవరెడ్డి, పి.వెంకటరామయ్య, మాకా ఆంజనేయులు, రిమ్స్ బాబురావు, రంగారావు, నరేంద్ర, దిగ్విజయ్ వై.పూర్ణచంద్ర, పొదిలి బాల గురవయ్య, సబ్బు శ్రీను పాల్గొన్నారు.

## గాడిపర్తికి నివాళులర్పించిన మంత్రి గొట్టిపాటి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షులు గాడిపర్తి వెంకటరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు మండలంలో పార్టీకి ఎనలేని సేవలు అందించిన వెంకటరావు మృతి పార్టీకి వ్యక్తిగతంగా తనకు చాలా బాధ కలిగించిందని మంత్రి గొట్టిపాటి తన ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలకు సొంత మనిషిలా ఉండి పార్టీకి సేవలు చేశారని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంతమాగులూరు మార్కెటింగ్ యాడ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు వాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మండల స్థాయి క్రీడాపోటీలు ముగింపు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు,శుక్రవారాల్లో పాఠశాలల విద్యార్థులకు జరిగిన అండర్ 14, 17 బాలబాలికల మండల స్థాయి క్రీడాపోటీల సందర్భంగా విజేతలకు శుక్రవారం సాయంత్రం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అండర్17 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీలో విన్నర్స్ డిజిపేట, రన్నర్స్ పెదరాజుపాలెం, కబడ్డీ పోటీల్లో విన్నర్స్ పెదరాజుపాలెం, రన్నర్స్ సిఎస్ పురం,ఖోఖో పోటీల్లో విన్నర్స్ పెదరాజుపాలెం రన్నర్స్ సి.నాగుల వరం అదేవిధంగా అండర్17 బాలికల విభాగంలో కబడ్డీ పోటీల్లో విన్నర్స్ అరివేముల, రన్నర్స్ సి.నాగులవరం, ఖోఖో పోటీల్లో విన్నర్స్ సి.నాగుల వరం, రన్నర్స్ కెజిబివి విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. అదేవిధంగా అండర్14 బాలుర విభాగంలో వాలీబాల్ పోటీల్లో శాంతినికే తన్ సిఎస్ పురం, రన్నర్స్ అరివేముల, కబడ్డీ పోటీల్లో విన్నర్స్ డిజిపేట, రన్నర్స్ పెదరాజుపాలెం, ఖోఖో పోటీల్లో విన్నర్స్ పెదరాజుపాలెం, రన్నర్స్ డిజిపేట అదేవిధంగా అండర్14 బాలికల విభా గంలో కబడ్డీ పోటీలో విన్నర్స్ డిజిపేట, రన్నర్స్ అం బవరం, ఖోఖో పోటీలో విన్నర్స్ డిజిపేట, రన్నర్స్ అంబవరం పాఠశాలల విద్యార్థులు విజేత లుగా నిలిచినట్లు మండలస్థాయి ఛాంపియన్స్‌గా డిజిపేట హైస్కూలు నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా విజేతలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు పి.యం. రసూల్, కె.వెంకటే శ్వర్లు, షరీఫ్, డి.వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ గోదాసు జయరాములు, పావలి తిం´పతయ్య, వి.శ్రీనివాసులు, టి.సుబ్బయ్య, పావలి శ్రీహరి, షేక్ అబ్దుల్, వి.ప్రసాద్, బాలకొం డయ్య, మల్లికార్జున, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణమండపం నందు బాదం దీనదయల్ గుప్త, మాధవి కుమారుడు వివాహ మహోత్సవానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరై నూతన వధూవరులు మనీష్, లలితలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెదపూడి, కూచిపూడి హైస్కూల లో వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మరియు మానసిక ఆరోగ్య కోఆర్డినేటర్,కౌన్సిలర్ గంటా ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య నిపుణురాలు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ప్రధానమైనదని విద్యార్థులు చదువుతో పాటు మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని అన్నారు. మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత ఒత్తిడిని ఎదుర్కొనే పద్ధతులు ధ్యానం మరియు యోగా లాంటి సాధనల వల్ల కలిగే లాభాలపై విసదీకరించారు. విద్యార్థులు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే అన్ని సమస్యలు అధిగమించ గలరన్నారు.విద్యార్థులు చిన్నచిన్న విషయాల వల్ల దురాశ నిస్పృహ కుంగుబాటుకు గురై ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.వీటిని సమయపాలన యోగా ధ్యానం తల్లిదండ్రుల స్నేహపూర్వక సంభాషణ కౌన్సిలింగ్ థెరపీ వల్ల అధిగమించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను వెంటనే పూర్తి చేయాలి



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పది ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే అట్టి నిర్మాణాలు పూర్తి చేసి నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి మాజీ సభ్యులు కేఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్.జయప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి పి.స్వరూపరెడ్డి, జిల్లా నాయకులు యు.వెంకట్రావు, జి.శ్రీనివాసరెడ్డి, బి.శ్రీరాములు, యస్.కె.బషీరున్నీసా బేగం తదితరులతో కలిసి మార్కాపురంలోని రాయవరంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మెడికల్ కాలేజీ ప్రధాన భవనం 70శాతం పూర్తయినదని, బాలికల హాస్టల్ 80 శాతం నిర్మాణం జరిగిందని, ఆసుపత్రి భవనం పిల్లర్లు గ్రౌండ్ లెవెల్ వరకు వేయబడినవని తెలిపారు. పశ్చిమ ప్రకాశంలో వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలకు ఈ మెడికల్ కాలేజీ మరియు హాస్పటల్ ఒక వరం లాంటిదని, దానిని పిపిపి విధానంలోకి మార్చడం పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా వివిధ దశలలో ఉన్న 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రభుత్వమే పూర్తిచేసి నిర్వహించాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు.



## విఠలేశ్వర్‌నగర్‌లో తొలగిన మురుగునీటి బెడద

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విఠలేశ్వర నగర్ లో ముంపు ప్రాంతాలలోని నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించటం జరుగుతున్నదని భట్టిప్రోలు పంచాయతీ కార్యదర్శి మాంజీ నాయక్ తెలిపారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలోని విఠలేశ్వర్ నగర్ కాలనీ నందు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విఠలేశ్వర్ నగర్ కాలనీ లో గల చెరువు పొంగటం వలన విఠలేశ్వర్ నగర్ కాలనీలో రోడ్ల మీదకు నీరు వచ్చి ఆ ప్రాంతం రోడ్లన్నీ నేత మునిగిపోయినట్లు ఆయన తెలిపారు.అక్కడ నివసిస్తున్న ప్రజల వినతి మేరకు గ్రామ పంచాయతీ వారు ఇరిగేషన్ యస్ ఈ తో చర్చించి ఒకరోజు వెల్లటూరు ఛానల్ కు నీటిని



నిరుపదల చేయటం జరిగిందన్నారు. అక్కడ గల తూములను తెరిపించి తూముల ద్వారా నీటిని కాలువలోకి పంపించుట జరిగినదన్నారు.అదే విధంగా ఆయిల్ ఇంజన్ల ద్వారా చెరువులో నున్న నీటిని బెయిల్ అవుట్ చేయటం వలన విఠలేశ్వర్ నగర్ కాలనీలో రోడ్ల మీద ఉన్న నీరు పూర్తిగా తొలగించబడినదని ఈవో తెలిపారు.మురుగునీరు బయటకు పోయి రోడ్లన్నీ బయటపడటంతో ఆ ప్రాంతవాసులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## బాలికా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బాలికా సంరక్షణకు సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు,ఎంపిటిసి డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య)అన్నారు. శనివారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకల్లో వెంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంగయ్య,ఐసిడిఎస్ సీడీపీఓ షేక్ ఆషాబేగం పలువురు మాట్లాడుతూ బాలికలు ప్రతిఒక్కరు బాగా చదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని అదేవిధంగా బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రత్యేక కృషిచేయాలని బాలికల హక్కుల సంరక్షణకు ప్రత్యేకకృషి చేసి సమాజంలో బాలికలపై జరుగుతున్న హింస, అత్యాచారాలు నిరోధించేందుకు బాలికలు ధైర్యంగా పోరాటం చేయాలని రక్తహీనత లేకుండా మంచి పోషకవిలువలు గల ఆహార పదార్థాలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, సీడీపీఓ ఆషాబేగం, ఐసిడిఎస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం శామ్యూల్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గంధం కటాక్షం, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆనికాళ్ళపల్లెలో బాలికా దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఆనికాళ్ళపల్లె అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్త షేక్ షహనాజ్ అధ్వర్యంలో బాలికా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి గ్రామంలోని బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షహనాజ్ మాట్లాడుతూ బాలికల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చి బాలికలు చదువుకుని అన్నిరంగాల్లో రాణించినపుడు బాలికలకు సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని అదేవిధంగా బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్నివిధాలా సహకారాన్ని అందిస్తున్నట్లు బాలికలు ప్రతిఒక్కరు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడానికి బాలికల హక్కులు సంరక్షించుకునేందుకు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన బాలికలు, స్థానికులు పాల్గొన్నారు.



## ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్.మండల పరిధిలో ఉన్న ఉపాధి హామీ శ్రామికులకు అందరూ ఈకేవైసీ చేయాలని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెం లో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీలు అనే మాటను తొలగించి శ్రామికులు అనే మాటగా మార్చిందన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న శ్రామికులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించిందన్నారు. దాని ద్వారా నిధుల దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు

## కార్యకర్త కష్టంలో ఉంటే ముందుంటా: హుస్సేన్ రెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: కార్యకర్త కష్టంలో ఉంటే ముందుంటా ఎవరూ ఒంటరని అనిపించుకోరాదు ఇది పామూరు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి నిత్యమూ పలికే మాట. ఆ మాటలే ఆయన వ్యక్తిత్వానికి అద్దం. ప్రజలకోసం, కార్యకర్తలకోసం నిరంతరం కృషి చేస్తూ సేవతో పేరు సంపాదించిన నాయకుడిగా పామూరులో గౌరవం పొందుతున్నారు. హుస్సేన్ రెడ్డి రాజకీయ జీవితం పదవుల కోసం కాదు ప్రజల కోసం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు చిన్న సమస్య వచ్చినా ఆందోళన వ్యక్తం చేసే మొదటి మనిషి ఆయనే. ఎవరి ఇంటికి వెళ్లినా హుస్సేన్ రెడ్డి అన్న వస్తే పని అవుతుంది అనే నమ్మకం ప్రజల్లో గాఢంగా ఉంది. మండలంలోని ప్రతి గ్రామంలో ఆయన అడుగులు ప్రజా సమస్యల పరిష్కారానికి దారితీస్తున్నాయి. ఆయన నడతలో గౌరవం మాటల్లో ఆత్మీయత ఉంటుంది. కార్యకర్త ఫోన్ చేస్తే ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. అధికారుల దగ్గర ఫాలోఅప్ చేస్తూ సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుకడరు. సేవకే ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల మనసులు గెలుచుకున్నారు. పార్టీ శ్రేణుల్లో చిన్న గందరగోళం వచ్చినా ముందుగా స్పందించి శాంతి చేకూర్చేది ఆయనే. పామూరు వైఎస్ఆర్సిపి బలోపేతం వెనుక ఉన్న ప్రధాన శక్తిగా ఆయన పేరును పార్టీ శ్రేణులంతా గౌరవంగా పలుకుతున్నారు.

# సూర్య దినపత్రికకు శుభాకాంక్షలు

అక్షరమే ఆయుధంగా... ప్రజా సంక్షేమమే
ధ్యేయంగా కథనాలు ప్రచురిస్తూ, అందరి ఆదరాభిమానాలను చూరగొంటున్న
“నేటిదినపత్రిక సూర్య” 19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ మిత్రులకు శుభాకాంక్షలు

తెలుగు రాష్ట్రాలలో 30సం॥లు కీర్తి మెడికల్స్ నాణ్యమైన మందులను తక్కువ ధరలకు అందిస్తూ
ప్రజల మన్ననలు పొందుతూ ప్రకాశం జిల్లా
ఒంగోలులో కర్నూలు రోడ్డులో కీర్తి మెడికల్ స్టోర్ బ్రాంచ్ ప్రారంభించి
10 సం॥ల నుండి ఆదరిస్తున్న జిల్లా ప్రజలకు కీర్తి మెడికల్స్ శుభాకాంక్షలు

30TH ANNIVERSARY

# కీర్తి మెడికల్ స్టోర్స్

**PVT.LTD.**

24/7 SERVICE

ఉచిత డోర్ డెలివరి

హోల్‌సేల్ & రిటైల్ మావద్ద బేబికేర్ ప్రొడక్ట్స్, సర్జికల్ ఐటమ్స్, మెడిసిన్స్‌పై ప్రత్యేకమైన డిస్కౌంట్ కలదు.

## ఆంధ్రప్రదేశ్‌లో కీర్తి మెడికల్స్ బ్రాంచ్‌లు

తిరుపతి - ఒంగోలు - కనిగిరి - కందుకూరు - దర్శి - చిత్తూరు

కర్నూలు - అనంతపురం - కాకినాడ

## తెలంగాణలో కీర్తి మెడికల్స్ బ్రాంచ్‌లు

హైదరాబాద్ - వరంగల్ - కరీంనగర్





# గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎవరూ పట్టించుకోరా ?

- రొయ్యల కంపెనీల నుండి వచ్చే యర్ధాలు వల్ల అనర్ధాలు
- దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు
- అంటు రోగాలు వచ్చే ప్రమాదం
- సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆందోళన

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం బస్టాండ్ సెంటర్ ప్రక్కన కుమ్మరి పాలెం డ్రైనేజ్ కాలువపై ఉన్న వంతెన వద్ద నుండి ఎక్స్ మిలటరీ కాలనీ, పెట్రోల్ బంక్ మరియు హార్బర్ కు వెళ్లే అడ్డ రోడ్డు వరకు పక్కనే ఉన్న కాలువలో మురుగునీరు ప్రవహించి ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతుందని దీనికి కారణం ఆ మార్గ మధ్యలో గ్రామానికి నడిబొడ్డున రొయ్యల కంపెనీలు మరియు రొయ్యల చెరువులు ఉండటం వలన ఆ రొయ్యల కంపెనీలు నుండి వచ్చే వ్యర్థాలు మరియు వేస్ట్ వాటర్ ఆ కాలవలో వదలటం వలన ఆ కాలవ నుండి వ్యర్థాలు, ములుగు నీరు బయటకు వెళ్లే అవకాశం లేక అక్కడే నిల్వ ఉండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లి దుర్వాసనతో ప్రజలకు అంటూ రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అయితే ఆ రహదారిలో నిత్యం బాపట్ల, చీరాల, తెనాలి, గుంటూరు, హార్బర్ ,తదితర ప్రాంతాలకు కొన్ని వేలమంది ప్రయాణికులు మరియు వివిధ పనుల కోసం వెళ్లే పాదశారు లు వెళ్తూ వస్తూ ఉంటారు. వారందరూ ఆ మురుగు నీరు ప్రదేశానికి రాగానే ముక్కు మూసుకుని ఇబ్బందులు పడుతూ మరి కొందరైతే వాంతులు చేసుకుని మరి వెళ్తూ ఉంటారు. దీనికి కారణం రొయ్యల కంపెనీ నుండి వచ్చే వ్యర్థాలు మరియు ములుగు నీటి వల్లే ఇటీవల కొద్ది రోజుల క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కి ఈ సమస్యపై ఫిర్యాదులు అందడంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు కలెక్టర్ ఆ సమస్యను పరిశీలించి నివేదిక పంపించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పొల్యూషన్ అధికారులు వచ్చి స్థానిక తాసిల్దార్ మరియు మత్స్యశాఖ అధికారులతో తనిఖీలు చేసినప్పటికి ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే నిజాంపట్నం గ్రామ ప్రజలు రోగాల బారిన పడవలసి వస్తుందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు మరియు అధికార పార్టీ రాజకీయ నాయ కులు మరియు ప్రతిపక్ష నాయకులు మేల్కొని ఈ సమస్యను రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మరి యు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ నెలకొన్న సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని అదేవిధంగా గ్రామ ప్రజలకు మేలు కలిగేలా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుచున్నారు.



## రవి చంద్రని పరామర్శించిన మాల సంఘాల నాయకులు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మార్కెట్ యార్డ్ నందు సెక్రెటరీగా పనిచేస్తున్న రవిచంద్రకి పామూరు మండలం గోపాలపురం వద్ద బైక్ యాక్సిడెంట్ జరిగింది. కనిగిరిలోని గోపీనాథ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రవిచంద్రని శనివారం పరామర్శించిన అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య అఖిల భారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ ఎర్రజాల బాల నారాయణ, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, ప్రకాశం జిల్లా డిహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, కనిగిరి రిటైర్డ్ పోస్ట్మాన్ కుడారి కొండయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, దమ్ము రవి, రాయుడు, కనిగిరి మాల జేఏసీ అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, ప్రధాన కార్యదర్శి కోటపాటి రమణ పాల్గొన్నారు.



## సుందరీకరణగా మున్సిపల్ పార్కు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 22వ వార్డు బ్యాంకు కాలనీ నందు మునిసిపల్ పార్కు సుందరీకరణ భాగంగా కమిషనర్ ఆదేశాలను అనుసరించి శనివారం పార్కు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్న వ్యర్థాలను తొలగించారు. డోజర్ సాయంతో పార్కు పరిసరాలను చదును చేసి అందమైన మొక్కల ఏర్పాటుకు మార్గం సుగమం చేసారు. యుద్ధ ప్రాతిపదికన పార్కు సుందరీకరణ పనులు పూర్తిచేసి సాధ్యమైనంత త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కాలేజీలను కొనసాగించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్య వ్యవస్థ కొనసాగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కే.ఎస్ లక్ష్మణరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మార్కాపురంలోని ప్రెస్ క్లబ్‌లో జెవివి జిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య హక్కులకు, పేద ప్రజల వైద్యానికి హామీ ప్రభుత్వ మెడికల్ కాలేజీలతోనే సాధ్యమని, గతంలో మంజూరైన 17 మెడికల్ కాలేజీల నుండి మార్కాపురం మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని 10 మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చర్యలను ఉపసంహరించుకో వాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచిత ఆరోగ్యం అందేందుకు మెడికల్ కాలేజీ ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. సిఐటియు నాయకులు డీకేఎం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిపిపి పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ జయప్రకాష్, పి.స్వరూపారెడ్డి, ప్యాప్టో జిల్లా జనరల్ సెక్రటరీ ఎస్ఎండి రఫీ, ఎన్జీవో నాయకులు యక్కంటి రమేష్ రెడ్డి, బి.శరత్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉదయగిరి వెంకట్రావు, జి.శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వర రావు, ఎన్.చంద్రశేఖరయ్య, ఎన్ వెంకటేష్, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ బషిరున్నీసా బేగం, బి.శ్రీరాములు, వై.పాపయ్య, సిఐటియు నాయకులు పి.రూబెన్, రైతు సంఘం నాయకులు జి.రాజశేఖర్ రెడ్డి కె.సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య,పోస్టల్ యూనియన్ నాయకులు సిహెచ్ చెన్నకేశవులు, మున్సిపల్ నాయకులు పి.సుబ్బరాయుడు, మెడికల్ రెప్ యూనియన్ నాయకులు పి.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ రేష్మ అభినందనలు




సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పనిచేస్తున్న పిజిటి బాటనీ అధ్యాపకురాలు పి.నళిని అదేవిధంగా సీఆర్‌టి సోషల్ అధ్యాపకురాలు కె.పార్వతి ఇటీవల జరిగిన డియస్సీలో నళిని,పార్వతి స్కూలుఅసిస్టెంట్లుగా ఎంపికై శిక్షణా తరగతులు పూర్తిచేసుకున్న సందర్భంగా నళిని,పార్వతిలకు ప్రత్యేక కెజిబివి తరపున ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతు న్నట్లు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అన్నా రు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రేష్మ మాట్లాడు తూ విధులపట్ల అంకితభావంతో పనిచేస్తూ కెజిబివి విద్యార్థినులకు ఉన్నతవిద్యను అందించి కెజిబివి అభివృద్ధికి విద్యా ర్థినులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసి గుర్తింపు తీసుకువచ్చిన వారిలో నళిని, పార్వతి కృషి అభినందనీయమని ఉపాధ్యాయవృత్తిలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మంచి పేరు గౌరవం గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకుంటూ స్కూలు అసిస్టెంట్లుగా నియమతులైన నళిని, పార్వతి లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కెజిబివి ప్రిన్సిపాల్ రేష్మ అన్నారు. అదేవిధంగా చిన్నతనం నుండి నళిని, పార్వతి కలిసిమెలిసి ఒకేపాఠశాలలో చదువుకుని కెజిబివి అధ్యాప కులుగా ఉంటూ పట్టుదలతో డియస్సీ రాసి స్కూలు అసిస్టెంట్లుగా ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు.



## బాలికా విద్యను ప్రోత్సహించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాలిక విద్యను ప్రోత్సహిస్తూ, బాలికలును సంరక్షిద్దామని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇన కొల్లు పోలీసురావు అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న గిరిజనుల బాలికల వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్ధాలను నివారించి వారి హక్కులను తెలియపరచడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభించిన విషయాన్ని ఆయన తెలిపారు. ప్రతినెల కరుణ జీవన్ మినిస్ట్రీస్ ద్వారా పదిమందికి చేయూత నిద్దాంబి చైతన్య పరుద్దాం లో భాగంగా బాలికలకు నోటు పుస్తకాలు , పెన్ను, పెన్సిల్స్, ఆహార పదార్థాలు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఏకశిర నరసింహారావు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు ఎం పరమానంద కుమార్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు



## నూతన దంపతులను ఆశీర్వదించిన జనసేన నేతలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని మూలపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు బెజ్జం బాబురావు కుమారుడు మనోజ్ కుమార్, ప్రసన్నకుమారి వివాహ వేడుకలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, యాజలి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇక్కుర్తి చక్రపాణి, గంట నాగమల్లేశ్వరరావు, సాయి మురళి, జహీర్, సయ్యద్ అన్సారి, షైక్ రఫీ, జిడుగు రాజేష్, గండూరి మోహన్, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరు నుండి ఒంగోలు వెళ్లే రోడ్డు మార్గంలో సుందరమ్మ వాగు దగ్గర తారు రోడ్డు మధ్యభాగంలో 20 అడుగుల పొడవున ఉబ్బెత్తుగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈరోడ్డు మార్గంలో తరచూ అధిక లోడు వాహనాలు తిరుగుతుండడంతో రోడ్డు మధ్యలో ఉబ్బెత్తుగా మారింది. దీంతో ఈ ప్రాంతం ప్రమాదాలకు కారణమైంది. ప్రధానంగా రాత్రి వేళల్లో ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనదారులకు సరిగ్గా కనపడక ఈ ప్రాంతం వచ్చేసరికి వాహనాలు అదుపు తప్పి పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. సుమారు 6 నెలల క్రితం మంగమూరు గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఒంగోలు పనికి వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో తమ ద్విచక్ర వాహనం స్లిప్పయి పడిపోయి వాహనం వెనుక వైపున కూర్చున్న మహిళ పడిపోయి తలకు తీవ్ర గాయాలయ్యాయి.దాంతో ఆమె ఒంగోలు ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ సుమారు పది లక్షల రూపాయలు ఖర్చయి అనంతరం మృత్యువాత పడింది .ఈ ప్రాంతంలోనే శుక్రవారం రాత్రి మంగమూరుకు చెందిన ఒక యువకుడు ఒంగోలుకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తున్న సమయంలో ఉబ్బెత్తు తారు రోడ్డు ప్రాంతంలో వాహనం స్లిప్ అయి పడి పోయి తీవ్ర గాయాలయ్యాయి. దాంతో ఆ యువకుడు ఒంగోలు ఓ ప్రైవేటు హాస్పిటల్లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు .రోడ్డును సరిచేసి శ్రమదానం చేసిన వారిలో మంగమూరు అంబేద్కర్ నగర్ యువత యువకులు కొండసి ఒగు ధనుంజయ, పైడి హనుమంతరావు, పందిపాటి రవి, కసుకుర్తి శివ, కంకణాల వెంకటేశ్వర్లు మంచికలపాటి శ్రీనివాసరావు తదితరులున్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## అంతర్జాతీయ బాలికా దినోత్సవం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలంలోని పేర్నమిట్టలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేర్నమిట్ట ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ అనురాధ అధ్యక్షుత వహించారు. కిషోర్ బాలికలకు బాల్య వివాహాలు, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. ఆరోగ్యం, నాణ్యమైన విద్య, బాల్యవివాహాలు నివారణ, అక్రమ రవాణా, తదితర వాటిపై ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ కిషోర్ బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆర్. సుజాత, కామేశ్వరి, గౌసియా, శ్యామల కుమారి, పి.సుజాత, అనసూర్య, జ్యోతి, భువన, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా బేస్తవారిపేట గ్రామంలోని షాప్ నెంబర్ 27 వద్ద గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మట్ట రమేష్, టౌన్ అధ్యక్షుడు సైదులు, మైనార్టీ నాయకులు రషీద్, సందు రమేష్, నారా కొండయ్య, యర్రంశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ శాఖ తరఫున డిప్యూటీ తహసీల్దార్ భారతి భాయ్, ఆర్ఐ కాశయ్య, వీఆర్వో శేఖర్ రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పారదర్శకంగా అందించాలని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలికల చిరునవ్వే దేశ భవిష్యత్తు



దర్శి, మేజర్‌న్యూస్: బాలికల చిరునవ్వే దేశ భవిష్యత్తు అని, ప్రతి బాల బాలికకు నాణ్యమైన విద్య ఆరోగ్యం రక్షణ అందించటమే టిడిపి ప్రభుత్వం ధ్యేయం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. బాలికను గౌరవించినచోట దేవతలు నివసిస్తారు. మన సంస్కృతి చెప్పిన సత్యమిది. తల్లిదండ్రులు కుమార్తెలను విద్యకు దూరం చేయకూడదు. జీవితంలో ఏ అడ్డంకీ వారి పురోగతిని ఆపలేనంతగా నైతిక విలువలు, ఆత్మరక్షణ నైపుణ్యాలతో పెంచాలి. బాలికల హక్కుల ప్రోత్సాహం, లింగ వివక్షను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమానత్వాన్ని చూపి బాలికల సమస్యల పరిష్కారానికి చేతులు కలుపుదామని డాక్టర్ లక్ష్మి కోరారు.

## 60 మంది ఓటర్ల సమస్యలు పరిష్కరించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో కుటుంబ సాధికారిక సారదులు కె యస్ యస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ 60 మంది ఓటర్ల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎస్ సభ్యులకు శిక్షణ, ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు 60 ఓటర్స్ ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని గ్రామ పార్టీ లేక మండల పార్టీ లేక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, మండలం ప్రధాన కార్యదదర్శి మురహరి నరసయ్య, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం నాయకులు మండల తెలుగు రైతు అధ్యక్షులు కందుల వెంకట సుబ్బారెడ్డి, అంబ్రా కనకరాజు బాషా, మైనారిటీ సెల్ అధ్యక్షులు జిలాని సానికొమ్ము సుబ్బారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, చికటి వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి, గాదె జయ రామిరెడ్డి, సఫీర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి: ఐద్వా




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మహిళలు హక్కుల సాధన కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా ) రాష్ట్ర 16వ మహాసభలు అనంతపురంలో ఈ నెల 13,14 ,15 తేదీలలో జరుగుతున్న సందర్భంగా సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్‌లో శనివారం ఐద్వా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ మహాసభలకి రాష్ట్ర నలుమూలల నుండి 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపింది. ఈ మహాసభలో గత మూడేళ్ల కాలంలో జరిగిన ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత శక్తివంతమైన ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లటానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. మహిళలపై జరిగే హింస , కుటుంబాలను గుల్ల చేస్తున్న మద్యం మత్తు పదార్థాలు, మహిళల ఉపాధి తక్కువ వేతనాలు , మైక్రో ఫైనాన్స్ వడ్డీ వ్యాపారం పొదుపు పేరుతో దోపిడీ, ఆంధ్రుల భవిష్యత్తును జీవితాలను నాశనం చేయుచున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తదితర సమస్యలపై తీర్మానాల కోసం లోతైన చర్చలు జరుగుతా యని అన్నారు. స్త్రీల రక్షణ కోసం అనేక చట్టాలను పోరాడి సాధించుకున్నామని ఆస్తి హక్కు, వరకట్న నిరోధక చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం నిర్భయ వంటి అనేక చట్టాలను సాధించుకోవటానికి అనేక ఉద్యమాలను ఐద్వా చేపట్టిందని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కోసం అలుపెరగని పోరాటం చేసిందని అన్నారు. స్త్రీ పురుషుల సమానత్వం కుల మత జాతి ప్రాంతం భాషల సమానత్వం కోసం నిరంతరం ఐద్వా పోరాడుతున్నదని తెలిపారు. రాబోయే కాలం మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ మహా సభలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు కెబుజ్జి, మహిళలు కె.లత, కె.అనిత, కే.చిట్టెమ్మ, కె.జ్యోతి, వెంకటేశ్వరమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటా గుండ్లలో సాధికారిక సారధుల సమావేశం



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్ మండల పరిధిలోని కూటా గుండ్ల గ్రామంలో కుటుంబ సాధికారిక సారదులు కెఎస్ఎస్ సభ్యులతో గ్రామ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని కెఎస్ఎస్ సభ్యులకు శిక్షణ మరియు ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు 60 ఓటర్స్ ఇండ్లకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని గ్రామ పార్టీ లేక మండల పార్టీ లేక శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కస్టర్ కన్వీనర్ గాయం తిరుపతిరెడ్డి, మండలం ప్రధాన కార్యదదర్శి మురహరి నరసయ్య మరియు కూటగుండ్ల గ్రామ తెలుగుదేశం నాయకులు శ్యామల పుల్లారెడ్డి, దేవి రెడ్డి తిరుపతి రెడ్డి, దేవి రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసులు, ఆచారి గాలం తిరుపతయ్య, కట్ట రాంబాబు, ప్రతాప్ వేము వెంకయ్య ప్రభాకర్ మహేష్ బాబు వినయ్ కుమార్, మండల తెలుగుదేశం నాయకులు కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి చికటి వెంకట వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, సఫీర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు లాంఛనంగా ప్రారంభం



, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ క్యూఆర్ కోడ్ ద్వారా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం స్థానిక తాసిల్దార్ డీ.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల సంజీవరెడ్డి, ప్రజాప్రతి నిధులతో కలిసి లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలునిపల్లి, కొమరోలు, తాతిరెడ్డి పల్లె రేషన్ షాపుల వద్ద రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలానికి మొత్తం 26 రేషన్ షాపులో గాను 11, 378 స్మార్ట్ కార్డులు రావడం జరిగిందని, వీటిను ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు ప్రారంభించడం జరిగిందని, ఈరోజు నుండి అన్ని రేషన్ షాపుల వద్ద విఆర్వోలు,రేషన్ షాపు డీలర్ల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజే శారు. స్మార్ట్ కార్డులను పొందాలనుకునే వారు రేషన్ షాపుల వద్దకు వెళ్లి బయోమెట్రిక్, ఐరిష్, ఓటిపిల ద్వారా ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి, పొందాల్సి ఉంటుందని తెలియజేశారు. అంతేకాకుండా వికలాంగులకు వృద్ధులకు సంబంధించిన స్మార్ట్ కార్డులను రేషన్ షాపు డీలర్లే వారి ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందని, కావున రేషన్ కార్డు దారులు ఎటువంటి తొందరపాటు పడాల్సిన అవసరం లేదని తెలియజేశారు. అలాగే రేషన్ షాపుల వద్ద రేషన్ కార్డుదారులకు సరైన వసతులను కల్పించి స్మార్ట్ కార్డుల పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా జాగ్రత్తగా పంపిణీ చేయాలని, పర్యవేక్షణ సిబ్బంది జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య వీఆర్వో రమణారావు, పాండు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, పులకుర్తి వెంకటేశ్వర్లు, బిజ్జం నరసిం హులు, డీలర్ బాషా, ఎలీషా, స్థానిక నాయ కులు, రెవెన్యూ సిబ్బంది, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ బాలికా దినోత్సవం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు బాలికా దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) కోఆర్డినేటర్ బడుగు కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ అధికారి పసుమర్తి పురుషోత్తంరావు హాజరై అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రాము ఖ్యతను, బాల్యవివాహాలు, బాలల రక్షణ,బాలల హక్కులు,బాలలపై లైంగిక వేధింపులు, ఫోనోగ్రఫీ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు లీల, రమాదేవి, వెంకటలక్ష్మి, హేమలత సిఫార్డ్ సంస్థ కౌన్సిలర్ నాగరాజు, అవుట్ రీచ్ వర్కర్ సయ్యద్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో ...

బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలిక దినోత్సవం బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఘనంగా నిర్వహించారు. 'నేటి బాలిక' మన ఉజ్వల భవిష్యత్తుకు మా ప్రియదర్శి అనే ఇతివృత్తంతో ఈ వేడుకను మహిళా సాధికారిక కమిటీ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జాతీయ సేవ పథకం కమిటీలు సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ లింగిశెట్టి దివ్య తేజస్వి హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక విద్య ప్రాముఖ్యతను గురించి చెప్పారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యక్షులు ఉప్పల్నేని శ్రీనివాస్, సెక్రటరీ మానవ నాగేశ్వరరావు, కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగ సతీష్ కుమార్, మహిళా సాధికారిక కమిటీ కన్వీనర్ వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సూచనలతో ఉయ్యాలవాడ గ్రామపంచాయతీ, ఉయ్యాలవాడ అంకాలమ్మ పల్లె, గ్రామంలోని టిడిపి నాయకులు ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, టిడిపి నాయకులు పాపిరెడ్డి నారాయణరెడ్డితో ఇంటింటికి వెళ్లి రేషన్ స్మార్ట్ కార్డులు పంప్పిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు ఉయ్యాలవాడ మాజీ సర్పంచి బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, నీటి సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి నారాయణరెడ్డి, మండల ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, టిడిపి అభిమానులు, కార్యకర్తలు, రేషన్ డీలర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# గెలుపే లక్ష్యంగా పోటీతత్వంతో ముందుకెళ్లాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: క్రీడల్లో మాదిరిగానే మన దైనందిన జీవితంలోను గెలుపు లక్ష్యంగా పోటీతత్వంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఏడవ రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి ఎంపిక పోటీలు శనివారం స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మొదలయ్యాయి.రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి వెలిగించి ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. క్రీడా పోటీల ప్రారంభ సూచికగా జాతీయ జెండాను కలెక్టర్ ఎగరవేయగా, రెవెన్యూ అసోసియేషన్ జెండాను సంఘంజిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు ఎగరవేశారు. తదుపరి వాలీబాల్ క్రీడను సర్వీస్ చేసి ప్రారంభించారు. అలాగే కబడ్డీ, కుర్చీలాట, చదరంగం,





క్యారం బోర్డ్ క్రీడలను ప్రారంభిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలను బాపట్లలో గొప్ప అవకాశాలు కల్పిస్తామని ప్రోత్సహిస్తూ ప్రసంగం చేశారు. అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడల్లో బాపట్ల జిల్లా విజయం సాధించాలని కలెక్టర్ చెప్పారు. అన్ని క్రీడల్లో బాపట్ల జిల్లాకు అధికంగా పతకాలు రావాలన్నారు. బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, కార్య దర్శి ఎం నాగేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె.పాల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

తాళ్ళురు, మేజర్‌న్యూస్: ప్రస్తుత రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడుతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దారు బి.రమణారావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కుటుంబ సభ్యుల వివరాలు, వారు రేషన్ సరుకులు పొందే దుకాణ డీలర్ వివరాలతో ఏటీఎం కార్డు సైజులో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ విధానాన్ని పటిష్టపరచి వృద్ధులు, వికలాంగుల ఇంటికే నేరుగా రేషన్ సరుకులను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సీనియర్ నాయకులు మానం రమేష్ బాబు మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, సరుకులు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుల మేడగం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నెలలో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువ నాయకుడు ఐ.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రేషన్ షాపు డీలర్లు. మాగంటి శ్రీను, మారిశెట్టి హనుమంతరావు, వీఆర్వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలపై రైతులకు శాస్త్రవేత్తల సూచనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పాపాయి పాలెం రైతు సేవ కేంద్రం పరిధిలో గల వరి పంట పొలాలను శనివారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరిలో ముఖ్యంగా ఎదపెట్టిన పొలాల్లో వర్షం లేని కారణం వలన నీరు లేకపోవడం వల్ల బెట్టకు వచ్చి ఎండిపోవడంగమనించడం తోపాటు నాట్లు వేసిన పంటలు కూడా పరిశీలించడం జరిగినది. ఇందులో భాగంగా ముఖ్యంగా నీటి సమస్య ఉందేమో అని నీటి పరీక్ష చేయుటకు మరియు భూసార పరీక్ష చేయుటకు భూసార పరీక్ష కేంద్రం నుండి శాస్త్రవేత్తలు వచ్చి నమూనా తీసుకొని వెళ్ళటం జరిగినదని వేటపాలెం మండల వ్యవసాయ అధికారి సరిత అన్నారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, వరి పంటలో ఎక్కువగా కలుపు మందులు వాడడం వల్ల ఇబ్బందులు రావచ్చుని సరైన మోతాదులో కలుపు మందులు వాడుకోవాలని సూచించారు. అంతేకాకుండా నీళ్ల పొలంలో ఉండే విధంగా చూడాలని, కొన్ని పొలాలలో అసలు నీళ్లు లేకపోవడం వల్ల ఎండిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఎ టిటిసి సెంటర్ కోఆర్డినేటర్ అచ్యుత రాజ్, జిల్లా భూసార పరీక్ష కేంద్రం చీరాల వ్యవసాయ సహాయ సంచాలకులు రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి సరిత, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ స్వాతి, పాపాయపాలెం రైతు సోదరులు పాల్గొన్నారు.

## దోపిడి దొంగలు హల్ చల్ అని సోషల్ మీడియా వస్తున్న కథనాలు పూర్తిగా అవాస్తవం

### - కంభం ఎస్సై నరసింహారావు -




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జగ్గంబోట్ల క్రిష్టాపురంలో దోపిడి దొంగలు హల్ చల్ అని ఉదయం నుండి సోషల్ మీడియాలో వస్తున్న కథనానికి పోలీసులు స్పందించారు. అతను పశ్చిమ బెంగాల్‌కి చెందిన వ్యక్తి అని బేల్దారు పనుల నిమిత్తం కర్ణాటక వచ్చి అక్కడినుండి తప్పిపోయి ఇటు వచ్చాడని. అతనికి మతిస్థిమితం కూడా సరిగ్గా లేదు అని గుర్తించారు. అతను దొంగ కాదు అని అతని వెంబడి ఇంకెవరు లేరు అని తేల్చారు. ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురి కావలసిన పనిలేదని ప్రతి గ్రామం పై నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని కంభం ఎస్సై నరసింహారావు తెలిపారు.

## పలు వివాహ కార్యక్రమాలలో డాక్టర్ లక్ష్మీ దంపతులు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామ టిడిపి నాయకులు పర్వాతనేని ఆంజనేయులు - అంజమ్మ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు చిరంజీవి - వీర ప్రసన్నలను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆశీర్వదించారు. పోలవరం గ్రామ టిడిపి నాయకులు కిలారి శ్రీనివాసరావు కృష్ణవేణిల దంపతుల కుమార్తె రజిని వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. శంకరాపురం గ్రామంలో మేదరమెట్ల రాంబాబు వివాహ వేడుక కార్యక్రమానికి హాజరై వివాహ శుభాకాంక్షలు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకుల డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం కోసమే స్మార్ట్ కార్డుల పంపిణీ తహసిల్దార్



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థత, ఆధునీకరణ తీసుకురావడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక అమ్మవారి శాల వీధిలోని రత్నం రేషన్ దుకాణం నందు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నూతన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్‌సాహెబ్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల వల్ల రాష్ట్రంలో ఎక్కడైనా లబ్ధిదారులు రేషన్ సరుకులు పొందే సౌకర్యం లభిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనంతరం అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు రైతుకార్యదర్శి ఆవులూరి ఎలమంద, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వర రావు, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పొదిలిలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలిలోని అమ్మవారి శాల వీధిలో ఉన్న 22వ చౌక దఖాణం లో శనివారం రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ మరింత పారదర్శకంగా ఉంటుందని, బయోమెట్రిక్ విధానం ద్వారా మోసాలను అరికట్టి, సరైన లబ్ధిదారులకు రేషన్ అందేలా ఈ స్మార్ట్ కార్డు దోహదపడుతుందన్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ స్మార్ట్ కార్డులు డిజిటల్ యుగంలో రేషన్ వ్యవస్థను ఆధునికంగా మార్చే కీలకమైన అడుగు అని,ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవల ద్వారా పారదర్శకత, వేగం, న్యాయం కలసి ప్రజలకు చేరుతాయని పేర్కొన్నారు.

## యూపీఐ పేమెంట్స్‌లో మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల: ఎవరైనా దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి నగదు చెల్లిస్తామని మీ ఫోన్ లేదా మీ యూపీఐ పిన్ అడుగుతున్నారంటే వారు మోసం చేస్తున్నారని గ్రహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రజ లను హెచ్చరించారు. నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ యూపీఐ పేమెంట్స్‌లో జరిగే మోసాల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ ఐ4సి వారు అక్టోబర్ నెలను సైబర్ నేరాల అవగాహన మాసంగా ప్రకటించినందున దానిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతోందని చెప్పారు. యూపీఐ పేమెంట్స్ విషయంలో జాగ్రత్త తీసుకోకపోతే సైబర్ నేరస్తుల మోసానికి గురయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని, లేదా నేష నల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలన్నారు. మీదగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

## స్మార్ట్ రేషన్‌కార్డ్ పంపిణీలో ఇమ్మడి కాశీనాథ్, తాహసిల్దార్, టిడిపి నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం పూల సుబ్బయ్య కాలనీ నందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ద్వారా ఏర్పాటు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు రాష్ట్రంలో ఏ ప్రాంతం నుండి అయిన వారి రేషన్ తీసుకోవచ్చని, అలాగే డిజిటలైజేషన్ ద్వారా ఏర్పాటుచేసిన స్మార్ట్‌కార్డు ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవిన్యూ అధికారి చిరంజీవి, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, టీడీపీ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, డాక్టర్ మౌలాలి, తాళ్లపల్లి సత్యనారాయణ, పఠాన్ ఇబ్రహీం, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, ఉమ్మడి రవీంద్ర, శివ సింగ్, ఫణీంద్ర, స్థానిక సచివాల సిబ్బంది, స్థానిక రేషన్ డీలర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని హైవే ఎన్‌హెచ్ 216 వద్ద మచ్చవారిపాలెం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడే అక్కడే మృతి చెందారు. మృతుడు వయస్సు 35 నుండి 40 ఉండొచ్చు అని పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తి ఎవరనేది ఆచూకీ తెలివి రాలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిసిన యెడల పట్టణ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.